# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 308 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 19-12 -2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





# బీఆర్ఎస్ ప్రజల వైపా? అదానీ వైపా?

- అదానీ, ప్రధానీ తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఈ అవినీతిపై మీ వైఖరేంటి ? బీఆర్ఎస్‌కు సీఎం సూటి ప్రశ్న
- అక్రమాలపై శాసనసభలో చర్చకు కాంగ్రెస్ సిద్ధమంటూ స్పష్టీకరణ
- తన స్నేహితుడిని కాపాడుకునేందుకే మోడీ యత్నిస్తున్నారని విమర్శ
- అదానీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాజ్‌భవన్ ఎదుట ధర్నా
- పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, కాంగ్రెస్ నేతలు


**18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)-హైదరాబాద్**
అదానీ అవినీతిపై బీఆర్ఎస్ తన వైఖరి వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ పార్టీ తన విధానం ప్రకటించకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకలతో పాటు మణిపూర్ అల్లర్ల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ 'చలో రాజ్‌భవన్' కార్యక్రమాన్ని బుధవారం -మిగతా 2 లో



# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- మంత్రి పదవి నుంచి తొలగించాలి : ఖర్గే
- అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం
- సహించదు : రాహుల్

**18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)-న్యూఢిల్లీ**
రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై పార్లమెంట్ దద్దరిల్లింది. 'జై భీమ్.. జైజై భీమ్', 'అమిత్ షా క్షమాపణ చెప్పాలి' అంటూ నినాదాలు హోరెత్తాయి. అమిత్ షాను కేంద్ర హోంమంత్రిని పదవి నుంచి తొలగించాలంటూ -మిగతా 2 లో



## మీరు పన్నులేస్తే మేమూ వేస్తాం..

### భారత్‌కు ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్**
తమ దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారత్ సహా పలు దేశాలు అధిక పన్నులు వేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం -మిగతా 2 లో

## భూ భారతితో


# ప్రతి ఎకరాకూ భద్రత

- అనుభవదారుని కాలం మళ్లీ చేర్చాం
- ప్రతి రైతుకూ భూధార్ కోడ్
- పార్ట్-బి భూముల సమస్యను పరిష్కరిస్తాం
- సాదాబైనామాలకు చట్టబద్ధత కల్పిస్తాం
- అప్పిలేట్ ట్రిబ్యునళ్ల ఏర్పాటు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



ప్రతి గ్రామానికీ రెవెన్యూ అధికారి

**18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)-హైదరాబాద్**
భూ భారతి చట్టం-2024 ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ భద్రత కల్పించడమే లక్ష్యంగా బిల్లును ప్రవేశపెడుతున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. అనుభవదారుని కాలాన్ని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. -మిగతా 2 లో



## నివాసమున్న గృహాలను హైడ్రా కూల్చదు

- -ఎఫ్‌టీఎల్‌లో ఉంటే కూల్చేస్తాం
- -అనుమతులు ఇచ్చిన అధికారులు కూడా బాధ్యులే..
- - భూ కబ్జాల వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులపై కఠిన చర్యలు
- -కమిషనర్ ఐజీ రంగనాథ్

**హైదరాబాద్**
హైడ్రా ఏర్పడక ముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదని, అయితే ఎఫ్‌టీఎల్‌లో -మిగతా 3 లో



## కోర్టు తలుపులు తెరిచే వుంటాయి

### ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేసే రైతులకు సుప్రీం హామీ

**18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)-న్యూఢిల్లీ**
ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతుల కోసం తమ తలుపులు తెరిచే వుంటాయని, అవసరమైన సూచనలు, సలహాలు పొందవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ సమస్యల గురించి చెప్పడానికి వారు -మిగతా 2 లో



# పల్లె పాటల గాన కోకిల రుక్మిణి

- పనికి తోడుగా పాటల జత
- యూట్యూబ్‌లో పల్లె గానంఐదు పాటలు, ఐదు లక్షల వినివులు
- జానపద గేయాలకు ప్రాణం పోస్తున్న శివన్నగూడెం స్వరం
- భగవత గీతాల నుంచి కోలాటం వరకురుక్మిణి ప్రతిభకు సలాం
- ప్రభుత్వం దృష్టి అవసరంరుక్మిణిలాంటి ప్రతిభలకు ప్రోత్సాహం ఇవ్వాలి

**హైదరాబాద్,18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నల్గొండ జిల్లా మర్రిగూడెం మండలం శివన్నగూడెం గ్రామం పల్లె గలిగే గాలి, చలువ చేసే పాటలతో నిండిపోయిన ప్రదేశం. అక్కడ జన్మించిన కట్టా రుక్మిణి ఇప్పుడు పల్లె గేయాల ప్రాతినిధ్యం వహిస్తూ, తన అరుదైన ప్రతిభతో జాతీయ స్థాయికి పల్లె సంగీతాన్ని పరిచయం చేస్తున్నారు. పల్లె గేయాలు, భగవత గీతాలు, యక్షగానం, -మిగతా 8 లో

# బీఆర్ఎస్ ప్రజల వైపా? అదానీ వైపా?

(మొదటి తరువాయి)

చేపట్టింది. పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్లకార్డులు, జెండాలు పట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి, అదానీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్‌భవన్‌కు దగ్గర్లో ర్యాలీని పోలీసులు నిలుపుదల చేయడంతో సీఎంతో పాటు మంత్రులు, ఇతర నేతలు అక్కడే రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందంలో భాగంగానే అదానీ మీద నమోదైన కేసు గురించి స్పందించడం లేదని విమర్శించారు. ”అరెస్టుల నుంచి తప్పించుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీకి లొంగిపోయింది. అందుకే అదానీపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత మాట్లాడటం లేదు. పార్లమెంట్‌లో వారి విధానమేంటో చెప్పాలి. మోడీ, కేసీఆర్ వేర్వేరు కాదు. ఇద్దరూ నాణేనికి బొమ్మాబొరుసు. వారికి చిత్తశుద్ధి ఉంటే అదానీ అవినీతిపై జేపీసీకి డిమాండ్ చేయాలి. ఆ పార్టీ కోరితే శాసనసభలో చర్చకు అనుమతిస్తాం. జేపీసీ కోసం శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దాం. బీఆర్ఎస్ ప్రజల వైపా? అదానీ వైపా? వెల్లడించాలి” అని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాల ముందు అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏండ్లు కష్టపడి అనేక జాతీయ సంస్థలను సృష్టిస్తే వాటిని మోడీ తన మిత్రులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిందని అమెరికా అత్యున్నత దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఫారెన్ కరెప్షన్ యాక్ట్ ప్రకారం అదానీ సంస్థలపై కేసు నమోదు చేసినా ఇప్పటి వరకు కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ”భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకుపోయాయి. అక్రమ వ్యాపారాల కోసం ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నాయి. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. అదానీ అవినీతిపై చర్చకు, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోడీ యత్నిస్తున్నారు. అదానీకి అమెరికా జైలా? తీహార్ జైలా? అనేది మోడీ నిర్ణయించాలి. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం” అని సీఎం రేవంత్ హెచ్చరించారు. ”సడక్‌సే సంసద్ తక్ గాంధీనే హమ్‌కో లడ్‌నే సిఖాయా” మేం గాంధీ వారసులం. అదానీ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గత కొంతకాలంగా అల్లర్లతో అట్టుడికిపోతున్న మణిపూర్‌ను ప్రధాని సందర్శించి శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

(మొదటి తరువాయి)

రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. బుధవారం పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష పార్టీలు అంబేద్కర్ చిత్రపటాలతో ఆందోళన చేపట్టాయి. కాంగ్రెస్, డిఎంకె, ఎన్‌సిపి, సిపిఎం, ఆర్‌జెడి, ఎస్‌పి, ఆప్, జెఎంఎం, ఐయుఎంఎల్, నేషనల్ కాన్ఫరెన్స్, సిపిఐ, ఆర్‌ఎస్‌పి తదితర పార్టీల నేతలు ఆందోళనలో పాల్గొన్నారు. రాజ్యసభ, లోక్‌సభ ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ, టిఆర్ బాలు (డిఎంకె), జాన్ బ్రిట్టాస్, వి శివదాసన్ (సిపిఎం), సంజరు సింగ్ (ఆప్), మనోజ్ కుమార్ ఝా (ఆర్‌జెడి), మహువా మాంఝీ (జెఎంఎం) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత, దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని అవమానించడాన్ని దేశం సహించదని అన్నారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తారని, కోట్లాది మంది దళితులు, అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవానికి ఆయన ప్రతీక అని అన్నారు.

**అట్టుడికిన ఉభయ సభలు**

అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనతో పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికాయి. లోక్‌సభ ప్రారంభమైన రెండు నిమిషాలకే మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను వెంటనే గురువారానికి వాయిదా వేశారు. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే తంతు నడిచింది. ప్రతిపక్షాల ఆందోళనతో ఎటువంటి కార్యకలాపాలు జరగకుండానే రాజ్యసభ గురువారానికి వాయిదా పడింది. అమిత్ షాపై టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రియన్ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులిచ్చారు.

**అమిత్ షా.. దేశానికి క్షమాపణ చెప్పాలి : ఖర్గే**

అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. వారికి రాజ్యాంగంపై నమ్మకం లేదని, వారు మనుస్మృతి గురించి మాట్లాడుతుంటారని విమర్శించారు. అమిత్ షాకు మద్దతుగా ప్రధాని మోడీ ఆరు పోస్టులు పెట్టారని, అంత అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎవరైనా అంబేద్కర్ గురించి తప్పుగా మాట్లాడితే, అలాంటి వ్యక్తిని కేబినెట్ నుంచి తొలగించాలని, కానీ వారిద్దరూ స్నేహితులు కనుక ఒకరి పాపాలకు మరొకరు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. అమిత్ షా దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను తమిళనాడు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రులు ఎంకె స్టాలిన్, మమతా బెనర్జీ, బిఎస్‌పి అధినేత్రి మాయావతి ఖండించారు.

**నా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది : అమిత్ షా**

తన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాజ్యసభలో రాజ్యాంగంపై మంగళవారం చర్చ జరుగుతున్న సమయంలో అమిత్‌షా మాట్లాడుతూ 'అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని చెప్పడం ఫ్యాషన్‌గా మారింది. ఇన్నిసార్లు దేవుడి పేరు చెప్పివుంటే వారికి స్వర్గంలో అయినా స్థానం లభిస్తుందని' కాంగ్రెస్‌నేతల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం కావడంతో బిజెపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అమిత్‌షా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు వ్యతిరేకమని అన్నారు. అమిత్ షాకు మద్దతుగా ప్రధాని మోడీ వరుసగా ఆరు ట్వీట్లు చేశారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలను కించపరచడానికి ఒక రాజవంశం నేతృత్వంలోని పార్టీ డర్టీ ట్రిక్స్‌కు పాల్పడుతోందంటూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.

# భూ భారతితో ప్రతి ఎకరాకూ భద్రత

(మొదటి తరువాయి)

ప్రతి రైతుకూ భూధార్ కోడ్ కేటాయిస్తామని ప్రకటించారు. సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలించి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. పార్ట్-బి భూముల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికీ ఒక అధికారిని నియమిస్తామని ప్రకటించారు. వేలాది పుస్తకాలు చదివిన మేధావి తెచ్చిన ధరణి పోర్టల్లో లక్షల సమస్యలు వచ్చాయని, వేలాది మంది రైతులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 10,900 గ్రామాల్లోని రెవెన్యూ వ్యవస్థను ఒక్క కలం పోటుతో కుప్పకూల్చారని విమర్శించారు. గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాల దాకా వెళ్లిందని చెప్పారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్టు ధరణి పరిస్థితి తయారైందని అన్నారు. గత పాలకులు తెచ్చిన ఈ లోప భూయిష్ట చట్టం వల్ల భూ యజమానికి తెలియ కుండానే చేతులు దాటి కాళ్ల కింద నేల కదిలిపోయిందని విమర్శించారు.

బుధవారం అసెంబ్లీలో భూభారతి బిల్లును సభ ముందు పెట్టారు. అందులోని కీలకాంశాలను వివరించారు. లోపభూయిష్టంగా ఆర్ఓఆర్ చట్టం-2020 ఉందనీ, దాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. దాని ద్వారా బాధితులు తమ సమస్యలు చెప్పుకున్నా.. పరిష్కారం చేసే మార్గం లేకుండా పోయిందన్నారు. లోపాల కారణంగా నాలుగు నెలలుగా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని తెలిపారు. 18 లక్షలా 26వేల ఎకరాలు పార్ట్ బీలో ఉన్నాయని, ఏ కారణం చేత ఈ భూమిని పార్ట్-బీలో పెట్టారనేది తెలియడం లేదని అన్నారు. ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ చట్టాన్ని రూపొందించామని స్పష్టం చేశారు. కొత్త చట్టం రూపకల్పనకు 18 రాష్ట్రాల్లోని ఆర్వోఆర్ చట్టాలను కమిటీ అధ్యయనం చేసిందనీ, చట్టం ముసాయిదాను 45 రోజుల పాటు పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని చెప్పారు. ఎక్కడా భేషజాలకు పోకుండా మేధావులు, రెవెన్యూ నిపుణులతో పాటు హరీశ్‌రావు, వినోద్‌కుమార్, పలు రాజకీయ పార్టీల నేతలు ఇచ్చిన మంచి సలహాలను కూడా స్వీకరించామన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తిరుమలగిరి మండలాలను ఎంపిక చేసి విస్తృతస్థాయిలో చర్చలు జరిపామన్నారు. ధరణి పోర్టల్‌లోని ఏవైనా మంచి విషయాలుంటే తీసుకుంటామనీ, ఎలాంటి భేషజాలకు వెళ్లబోమన్నారు. ఇప్పటి వరకు 22,23 సార్లు డ్రాఫ్టులు మార్చి బిల్లును ప్రవేశపెడుతున్నామని తెలిపారు.

ప్రత్యేక కమిటీ 33 జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరించిందని చెప్పారు. పాసు బుక్కుల్లో ఉన్న భూములకు, పొజిషన్‌లో ఉన్న భూములకు తేడా కనుక్కోవడానికి చట్టంలో నిబంధనలు రూపొందించా మన్నారు. గ్రామ కంఠం, ఆబాదీ భూములకు పరిష్కారాలు ఈ కొత్త చట్టంలో ఉన్నాయ న్నారు. పొజిషన్‌కు, పాసుబుక్కులో ఉన్న భూ విస్తీర్ణ వ్యత్యాసాలను సరిచేసేందుకు సర్వే నిర్వహిస్తామన్నారు. మ్యుటేషన్‌పై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో ఆధ్వర్యంలో అప్పీలేట్ అథారిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వారసత్వ ఆస్తుల అభ్యంతరాలపై అప్పిలేట్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. క్రాస్ చెక్ చేసి మ్యుటేషన్ చేసే అధికారం ఆర్డీవోకి కొత్త చట్టంలో కల్పిస్తుందన్నారు. సభ్యుల నుంచి మంచి సూచనలు వస్తే ఈ బిల్లులో చేర్చడానికి తమకు ఎలాంటి బేషజాలు లేవని స్పష్టం చేశారు. ఎమ్మార్వో రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు.

ఆర్డీఓ, కలెక్టర్ అప్పీల్ అథారిటీగా ఉంటారన్నారు. ఆ తర్వాత అప్పీల్ చేసుకోవడానికి ఒక ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ దేశంలో భూ సంస్కరణలు తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. సాదా బైనామాల కింద 9.24 లక్షల దరఖాస్తులొచ్చాయనీ, వాటికింద అభ్యంతరాలు ఏవైనా ఉంటే తెలుపుకునే అవకాశం చట్టంలో కల్పించామని వివరించారు. ప్రతి ఏడాదీ జమా బందీ కార్యక్రమం నిర్వహించేలా చట్టంలో పొందుపరిచామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునేలా భూభారతి చట్టాన్ని రూపొందించినట్టు మంత్రి చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే ఆప్షన్‌ను ప్రభుత్వం ఈ చట్టంలో పొందుపర్చిందన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని తారుమారు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకునేలా నిబంధనలు పొందుపర్చామని వివరిం చారు. భూభారతితో పట్టాదారులు, అనుభవదారులు అభద్రతా భావానికి గురి కావాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు.

# నివాసమున్న గృహాలను హైడ్రా కూల్చదు

ఉంటే మాత్రం కూల్చేస్తామని హైడ్రా కమిషనర్ ఐజీ రంగనాథ్ స్పష్టం చేశారు. చెరువులు, పార్కులతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇలాంటి సంస్థ దేశంలోనే మొట్ట మొదటిదని చెప్పారు. బుధవారం హైడ్రా ప్రధాన కార్యాయంలో ఆయన మాట్లాడుతూ.. దీర్ఘకాలిక ప్రయోజనాలను, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు ఈ ఏడాది జులై నాటికి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే కూల్చబోమన్నారు. అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం (ఉదాహరణకు ఎన్ కన్వెన్షన్) ఎప్పుడూ కట్టినా ఎఫ్‌టీఎల్‌లో ఉంటే కూల్చేస్తామన్నారు. గతంలో అనుమతులు ఇచ్చి, తరువాత రద్దు చేస్తే ఆ కట్టడాలు అక్రమ కట్టడాలే అవుతాయని, అవి నివాసాలు అయినా సరేనని, జులై తరువాత నిర్మాణం జరుగుతుంటే వాటిని అక్రమ కట్టడాలుగా పరిగణించి కూల్చుతామని చెప్పారు. అనుమతులు ఇచ్చిన అధికారులను కూడా బాధ్యులను చేస్తామన్నారు. కత్వా చెరువు, మల్లంపేటలో, అమీన్‌పూర్‌లో కూల్చివేతలు ఈ కేటగిరీలోకి వస్తాయని స్పష్టం చేశారు. పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్న ల్యాండ్ గ్రాబర్స్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, అలాంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామన్నారు. మల్లంపేట కొత్వాల్ చెరువు, అమీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలేనని చెప్పారు.

# కోర్టు తలుపులు తెరిచే వుంటాయి

(మొదటి తరువాయి)

నేరుగా రావచ్చని లేదా వారి ప్రతినిధులను పంపవచ్చని బుధవారం తెలిపింది. ఇందులో ఇమిడివున్న అన్ని పక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూనే సమస్యలను కోర్టు పరిశీలిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్ పేర్కొంది. ఖానౌరి సరిహద్దు వద్ద నిరవధిక నిరశన జరుపుతున్న రైతు నేత జగ్‌జిత్‌సింగ్ దలెవాల్‌తో వరుసగా చర్చలు జరుపుతున్నామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. గత 20 రోజులుగా నిరవధిక దీక్ష జరుపుతున్న దలెవాల్ ఆరోగ్య పరిస్థితిపై సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. అవసరమైన వైద్య సాయం అందజేయాల్సిందిగా పంజాబ్ ప్రభుత్వాన్ని కోరింది. తాము ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీతో చర్చలు జరిపేందుకు రైతులు నిరాకరిస్తున్నారని పేర్కొంది. దీనిపై తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.


## మీరు పన్నులేస్తే మేమూ వేస్తాం..

(మొదటి తరువాయి)

చేశారు. తాము కూడా ఆ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అలాగే ఎక్కువ పన్నులు వసూలు చేస్తామని ఆయన విలేకరులతో అన్నారు. 'వారు మా మీద పన్నులు వేస్తే అంతే మొత్తంలో మేమూ వారిపై పన్నులు విధిస్తాం. మేము పన్నులు వేస్తే వారూ వేస్తారు. అన్ని సందర్భాలలోనూ వారు మాపై పన్నులు వేస్తున్నారు. మేమేమో వారిపై వేయడం లేదు' అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు పిటిఐ వార్తా సంస్థ తెలిపింది.చైనాతో వాణిజ్య ఒప్పందంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన భారత్, బ్రెజిల్ దేశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కొన్ని అమెరికా వస్తువులపై ఈ రెండు దేశాలతో పాటు మరికొన్ని దేశాలు కూడా అధిక పన్నులు వసూలు చేస్తున్నాయని ట్రంప్ చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ వంద శాతం పన్ను వేస్తే అమెరికా కూడా ప్రతిగా అంతే వసూలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. 'భారత్ మాపై వంద శాతం పన్ను వేస్తే మేము ఏమీ వేయకూడదా? మీకు తెలుసు. వారు మాకు ఓ సైకిల్ పంపితే మేము కూడా సైకిల్ పంపుతాం' అని అన్నారు.

## నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలం

**- ఆరేండ్ల బాలుడిలో వ్యాధి లక్షణాలు**
**- చెన్నై తరలింపు**



**నెల్లూరు డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటాపురంలో జికా వైరస్ కలకలం రేపింది. విషయం తెలుసుకున్న వైద్యాధికారులు ఆ ప్రాంతంలో పర్యటించారు. జికా వైరస్ అనుమానిత బాలుడిని మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు నుంచి చెన్నరుకు బుధవారం తరలించారు. రక్తనమూనాలు సేకరించి పూణేలోని ల్యాబ్‌కు పంపించారు. ల్యాబ్ రిపోర్టు వచ్చే వరకు జికా వైరసా? కాదా? అనేది చెప్పలేమని డిఎం అండ్ హెచ్ఒ పెంచలయ్య తెలిపారు. ఈ గ్రామానికి చెందిన పలువురు జ్వరాలతో బాధపడుతున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం%ొ% వెంకటాపురం గ్రామానికి చెందిన బద్దల నాగరాజు, కల్యాణి దంపతుల ఆరు సంవత్సరాల కుమారుడు సుబ్బరాయుడు దుత్తలూరు ప్రయివేట్ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. ఆ బాలుడికి గతంలో అప్పుడప్పుడు ఫిట్స్ వస్తుండేది. ఇటీవల పది రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాడు. దీంతో, తల్లిదండ్రులు ఆ బాలుడిని నెల్లూరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు వ్యాధి లక్షణాలను బట్టి జీకా వైరస్ సోకి ఉంటుందని అనుమానించారు. బాలుడిని మెరుగైన చికిత్స కోసం చెన్నైకు తరలించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, మంచి వైద్యమందిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. గ్రామంలోని జ్వరపీడితులకు వైద్య బృందాలు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నాయి. ఈ సంఘటనతో ఆ గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనతో ఉన్నారు. మలేరియా విభాగం స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ రామ్‌నాథ్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్ఒ) అధికారి మౌనిక, పలువురు వైద్యులు గ్రామంలో పర్యటించారు. వైద్య బృందం సహాయంతో ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు.

## అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**కేశంపేట్,18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేశంపేట్ మండలం కొత్తపేట్ గ్రామం లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారితోపాటు బిజెపి సీనియర్ నాయకులు పసుల నర్సింహా యాదవ్, మోహన్ సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, సన్గోముల శ్యామ్ సుందర్ రెడ్డి, కరెడ్లనరేందర్ రెడ్డి,అత్తాపురం మహేందర్ రెడ్డి, మిద్దె గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## అమరగిరి భరత్ యాదవ్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బ్యాగుల పంపిణీ



**అమరగిరి, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమరగిరి గ్రామం అభివృద్ధి చెందాలని, ఎప్పటికైనా పర్యాటక కేంద్రంగా నిలవాలని కంకణబద్ధులైన భరత్ యాదవ్, నేడు గ్రామంలో స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, "ఏదైనా చదువుకుంటేనే ప్రతి ఒక్కరి ఎదుగుదలకు, వారి తల్లిదండ్రులకు, మరి ఆ గ్రామానికి పేరు వస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలి. భవిష్యత్తులోకి ఖచ్చితంగా ఆదర్శంగా ఉండాలి," అని తెలిపారు.

## అజిలాపూర్‌లో బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం



**వెల్దండ, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో 140, 141 బూత్ కమిటీ అధ్యక్షులను బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస ఆచారి ఆధ్వర్యంలో నియమించారు. 140, 141 బూత్ కమిటీ అధ్యక్షులుగా చంద్రశేఖర్ మరియు కుర్ర మల్లేష్‌లను మండల ప్రధాన కార్యదర్శి సమక్షంలో గ్రామ వాసులు ఎన్నుకున్నారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ మాట్లాడుతూ, బిజెపి పార్టీ నన్ను బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి మరియు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస ఆచారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీని ముందుకు తీసుకెళ్లి, పార్టీ గెలుపుకు కృషి చేస్తానని, ప్రతి కార్యకర్తను కలుస్తూ పార్టీ కోసం పని చేస్తానని వివరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మరియు కుర్ర మల్లేష్‌లను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పెద్ద గౌడ్, నిరంజన్ గౌడ్, శేఖర్ గౌడ్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ




**కడ్తాల్, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆకలితో ఉన్న వారికి సమయానికి భోజనం పెట్టడం చాలా పుణ్య ఫలం అని లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి అన్నారు.ఆయన తండ్రి వెంకట్రామ్రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కడ్తాల్‌లో అన్నప్రసాద వితరణ చేశారు. లయన్ సభ్యులు వారి వారి కుటుంబ సభ్యుల పేరు మీద ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 450 మంది భోజనం చేశారని లయన్ PRO పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ లయన్స్ ప్రెసిడెంట్ కండె సత్యం, లయన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్, గూదే రాజేందర్, జల్కం రమేష్ మరియు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం




**ఆమనగల్లు, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభమైంది. సర్వే ప్రారంభానికి ముందు మండల ఎంపిడిఓ కుసుమా మాధురి ఆదేశాల మేరకు, గ్రామ కార్యదర్శి మరియు ఇందిరమ్మ కమిటీ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సమావేశమై, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలపై చర్చించారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందిరమ్మ పథకం సర్వేలో భాగంగా, గ్రామ కార్యదర్శి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా, ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తూ, ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడం లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నికిత, ఫీల్డ్ అసిస్టెంట్ గౌతమి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు గొడుగు వెంకటేశ్, జాజాల శిరీష కుమార్ యాదవ్, పురుగుల పెంటయ్య, జాజాల వెంకటయ్య, పురుగుల యాదయ్య, లింగం ఈదన్న మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఆమనగల్లు, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన శంకరయ్యకు రూ 60,000, ఓర్సు పద్మకు రూ 13,000 సీఎం సహాయ నిధి నుండి చెక్కులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో షఫీ, రాములు, సత్యం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ కె.వి.ఎన్. రెడ్డిని మంగళవారం రేవంత్ మిత్ర మండలి అసిఫ్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అప్పం శ్రీను, రూపం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్త



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 18 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్త . ఈ సంద్భంగా కల్వ సుజాతా గుప్త ను వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పాలకవర్గాన్ని ఘనంగా సన్మనించారు. ఈ కార్యక్రమం లో వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పెద్దినారజు గుప్త, ప్రధాన కార్యదర్శి రేబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్తా, కార్యనిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా , ఉపాధ్యక్షులు నంగునూరు అశోక్ గుప్తా , వైవియూ నాగేశ్వరరావు గుప్తా , తాటి శ్రీనివాస్ గుప్తా , కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్తా , చందా సంతోష్ గుప్తా , అమర కృష్ణ గుప్తా , బల్లి శ్రీధర్ గుప్తా , సభ్యులు మిరియాల అరుణ్ కుమార్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



**ఆమనగల్లు, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల పెద్దతండ గ్రామంలో బాణావత్ సురేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమ, నాగేందర్, రామ్ చందర్, అప్పి,వంశీ గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పడిపూజ, అభిషేకం, అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో స్వాములు పాతకోట శ్రీశైలం, నరేష్ మరియు మాజీ సర్పంచ్ సోనా శ్రీను నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ళ సర్వే





**ఆమనగల్, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఆమనగల్ మండల మున్సిపల్ కమిషనర్ వసంత మరియు సిబ్బంది ఎల్లయ్య పేర్కొన్నారు. బుధవారం ఆమనగల్లో ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వేలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. పురపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తూ, ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, మైనారిటీ నాయకులు వాటర్ బాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖరీం, కాదర్, ఇందిరమ్మ దరఖాస్తుదారులు పద్మ, అప్పం శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఉప్పల వెంకటేష్



**వెల్దండ, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామంలో ఈరోజు అర్ధరాత్రి సామ పుల్లమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిస్ ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మృతుల కుటుంబానికి రూ. 3,000 ఆర్థిక సాయం గండికోట రాజు ద్వారా అందించారు. అదేవిధంగా, గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గండికోట రాజు రూ. 2,000 ఆర్థిక సాయం అందించారు. మొత్తం రూ. 5,000 ఆర్థిక సాయం మృతుల కుటుంబానికి అందజేశారు.

# సేవే లక్ష్యంగా ఉప్పల, జరుపల చారిటబుల్ ట్రస్ట్




**-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**
**-ముద్విన్ గ్రామంలో ఉప్పల, జర్పుల సంయుక్తల ఆధ్వర్యంలో వైద్య శిబిరం**
**-292 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేత**



కడ్తాల్,డిసెంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సేవే లక్ష్యంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ , జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా , మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఉప్పల అఖిల్ - బావన, నేతృత్వంలో కామినేని ఆస్పత్రి వైద్య బృందంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న 292 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారు సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడ్గుల్ సింగిల్ విండో చైర్మన్ తిరుమల్ రెడ్డి, ముద్విన్ మాజీ ఉపసర్పంచ్ వినోద్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రాజు, శ్రీను, అనిల్, జంగయ్య యాదవ్, జంగయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవ్, నాయకులు అర్థం చంద్రయ్య, అర్థం యాదయ్య, వేముల రమేష్, అర్థం శ్రీను, అర్థం ప్రకాష్, బుచ్చిబాబు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు నాయకులు , ఉప్పల వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను మర్యాదపూర్వక కలిసిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్,డిసెంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావును లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో కడ్తాల్ మండలలో పర్యటించేందుకు సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కడ్తాల్ మండలంలో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్విన్ గ్రామంలో నిరుపేదరాలికి నిర్మించిన నూతన ఇంటిని ప్రారంభించేందుకు రావాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేటీఆర్ త్వరలోనే కడ్తాల్ మండలంలో పర్యటిస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ లోకి చేరికలు



యాచారం డిసెంబర్ 18 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

యాచారం మండలం నల్లవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ డేరంగుల రాజు చేసిన అభివృద్ధి కి ఆకర్షితులై యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు డేరంగుల కొండల్ బీజేపీ లో చేరారు. కొండల్ కు రాజు కాషాయం కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వినోద్ కుమార్, ఓం యూత్ అధ్యక్షుడు సిరమోని శేకర్, గ్రామ మాజీ వార్డు సభ్యులు యాదయ్య, లక్ష్మీ జంగయ్య, సీనియర్ నాయకులు లక్షమయ్య , శ్రీధర్ రెడ్డి, యాదగిరి, స్వామి, రమేష్ , గణేష్ , రోశయ్య,రాజు, జంగయ్య, ధోని రామ్, రమేష్, భాస్కర్, రామకృష్ణ, స్వామి, తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు

# కొత్త రెవెన్యూ చట్టంతోనే భూ సమస్యలకు పరిష్కారం

**-భూభారతి చట్టాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం: వి.లచ్చిరెడ్డి**
**-సీఎంకు, రెవెన్యూ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన డీసీఏ, టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ నేతలు ...**

హైదరాబాద్, డిసెంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ఆర్వోఆర్ రెవెన్యూ చట్టాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్టుగా డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ పేర్కొన్నారు. భూభారతి పేరుతో వచ్చిన చట్టంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అసెంబ్లీలో కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని ప్రవేశ పెట్టి ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం బుధవారం సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. చట్ట రూపకల్పనకు విశేష కృషి చేసిన సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణులు భూమి సునీల్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కొత్త ఆర్వోఆర్ చట్టంలోని అంశాలను వివరించారు. గత చట్టంతో రైతులకు సేవ చేసే అధికారం కింది స్థాయి అధికారులకు లేకుండా పోయిందన్నారు. ఏ చిన్న భూ సమస్య వచ్చిన హైదరాబాద్‌లోని సీసీఎల్ఏ కార్యాలయం వరకు రావాల్సిన పరిస్థతి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు భూమి ఉన్న ప్రతి రైతుకు ఈ చట్టంతో పాస్ పుస్తకాలు వస్తాయన్నారు. ఇప్పుడున్న ధరణి రికార్డును పూర్తిగా ప్రక్షాళన చేసిన తర్వాతనే కొత్త చట్టం కింద నమోదు చేస్తారన్నారు. మ్యుటేషన్‌లో తప్పు జరిగితే అప్పీల్ చేసుకునే అవకాశం ఈ చట్టం కల్పిస్తోందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వెనువెంటనే మ్యుటేషన్, పాస్ పుస్తకం జారీ అవుతుందన్నారు. వారసత్వ భూములకు నిర్ణిత గడువులోపు విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాల జారీ చేస్తారన్నారు. 13బీ,



38ఈ, ఓఆర్సీ, లావోని భూములకు ఆర్డీఓలకు పాస్ పుస్తకాలు జారీ చేసే అధికారం ఈ చట్టంలో కల్పించారన్నారు. సాదాబైనామా దరఖాస్తులకు క్రమబద్ధీకరణకు ఈ చట్టం పరిష్కారం అవుతాయన్నారు. గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా భూమి హక్కుల రికార్డు రాబోతుందన్నారు. మనిషికి ఆధార్ వలె.. భూ యజమానులకు భూధార్ ఇవ్వనున్నట్టుగా తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలోనే రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, ప్రత్యేకంగా ట్రిబ్యునళ్ల ఏర్పాటు చేయనున్నట్టుగా చెప్పారు. కొత్త రెవెన్యూ చట్టంతో గ్రామానికో రెవెన్యూ అధికారితో అందుబాటులోకి రెవెన్యూ సేవలు సైతం అందుబాటులోకి వస్తాయన్నారు. సరిహద్దు, డబుల్ రిజిస్ట్రేషన్ వివాదాలు రాకుండా ఉండేందుకు మ్యుటేషన్‌తో పాటు మ్యాప్ కూడా వస్తుందన్నారు. అనుభవదారుడి కాలాన్ని కూడా రికార్డ్ లో ఉండే విధంగా తీసుకురావడం జరుగుతుందన్నారు. దీంతో భూ అనుభవదారుల హక్కుల పరిరక్షణ కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత చట్టంలో ఈ అవకాశం లేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో పూల్‌సింగ్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



నల్లగొండ జిల్లా డిసెంబర్ 18( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ శబరికొండ మణికంఠ స్వామి దేవాలయంలో 18వ మహా మండల పూజ అయ్యప్ప సన్నిధిలో ఉదయం ఆలయంలో పంచామృత అభిషేకములు, శ్రీ మహా గణపతి సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం, అష్టోత్తర కార్యక్రమం మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు స్థానిక ప్రజాపరతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ సర్కిల్ ఆఫీస్ తనిఖీ చేసిన షాద్నగర్ ఏసిపి



షాద్నగర్, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

షాద్నగర్ ఏసిపి రంగస్వామి ఆమనగల్ సర్కిల్ ఆఫీస్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా, కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి, కేసు పురోగతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సిఐ బి. ప్రమోద్ కుమార్, ఆమనగల్ ఎస్సై బి. వెంకటేష్, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కధం తొక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

**-ఆదాని మోడీ జోడి దేశ ప్రజలారా కళ్ళు తెరవండి అంటూ...**
**-ఛలో రాజ్ భవన్ కు కధం తొక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు.**



హైదరాబాద్, డిసెంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

దేశ ప్రతిష్టతను దెబ్బతీసేలా గౌతమ్ అదాని ఆర్థిక అవకతవకలు మరియు మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోడీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జి దీపదాస్ మున్షి, మంత్రులు మరియు చిన్నారెడ్డి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, కలిసి ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, బోదాస్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు....

## మతిస్థిమితం లేని మహిళను చేరదీసిన కొత్తపేట గ్రామస్థులు



కొత్తపేట,18డిసెంబర్,

మతిస్థిమితం లేని ఒక మహిళను కొత్తపేట గ్రామస్థులు చేరదీశారు. కొత్తపేట గ్రామంలో గుర్తు తెలియని మతిస్థిమితం లేని మహిళా కూర్చొని ఉండడాన్ని గమనించిన గ్రామస్థులు మంచి మనసుతో ఆమెను గమనించి చేరదీసి ఆమెకు భోజనం పెట్టి చేరదీశారు.సదరు మహిళను గ్రామస్థులు తన నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మతిస్థిమితం లేని మహిళను ఆదరించి తగిన సహాయ సహకారాలు అందించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు యాదవ్,హెూటల్ పిట్టల రాజు,దేవరకొండ సురేష్,తదితరులు పాగొన్నారు.

## కేస్లి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన కేస్లి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, కేస్లీ కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "కేస్లీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను," అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తారా సింగ్, గ్రామ నాయకులు శీను, హనుమంతు, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములు అందెల



**బడంగ్ పేట్, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న ముదిగొండ రాములు కూతురు లక్ష్మీ ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. ఈ దుర్ఘటనలో ఇంట్లో ఉన్న ఆహార ధాన్యాలు, ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇట్టి విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీరాములు అందెల సంఘటన స్థలానికి చేరుకొని దగ్ధమైన ఇల్లును సందర్శించి, బాధిత లక్ష్మీ గారిని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు, బడంగ్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రవణ్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్, సతీష్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మొగిలిగిద్దను మండలం చేయండి

శాసన మండలిలో మొగిలిగిద్ద మండల ప్రస్తావన



**షాద్ నగర్,18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్ నగర్ నియోజకవర్గంలోని మొగిలి గిద్ద గ్రామానికి ఎంతో చరిత్ర ఉందని, అన్ని అర్హతలు ఉన్న మొగిలిగిద్ధ గ్రామాన్ని ప్రత్యేకంగా గుర్తించాలని శాసన మండలి లో ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి కోరారు. బుధవారం శాసన మండలి సమావేశాల్లో ఎమ్మెల్సి మాట్లాడుతూ మండల ఏర్పాటుకు కావలసిన అన్ని అర్హతలు మొగిలి గిద్ధ గ్రామానికి ఉన్నాయన్నారు. బూర్గుల రామకృష్ణారావు, ప్రొఫెసర్ హరగోపాల్ వంటి వారు చదువుకున్న 163 ఏళ్ల నాటి పాఠశాల, పరిసర గ్రామాలలో 25 వేల మంది జనాభా, గతంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ భవనాలను మొగిలి గిద్ద గ్రామం కలిగి ఉందన్నారు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సొంత జిల్లా కాబట్టి పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని సభలో కోరారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖలో 510 జీవో ప్రకారం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై ప్రస్తావించారు. అదేవిధంగా సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి మాట్లాడుతూ ప్రభుత్వం నిధులను వెంటనే విడుదల చేయాలని సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## అక్రమ మద్యం ధ్వంసం చేసిన పోలీసులు

**షాద్ నగర్, డిసెంబరు 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలో గత కొన్ని రోజులుగా బెల్ట్ షాపులపై దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన, అమ్ముతున్న మద్యం ఎక్సైజ్ పోలీసులు, సివిల్ పోలీసులు దాడుల్లో పట్టుకున్నారు. ఈ రోజు పట్టుకున్న మద్యం జేసీబీ సాయంతో ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన మద్యం విలువ సుమారు రూ. 3 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ భూ భారతి (భూమిపై హక్కుల రికార్డు) బిల్లు, 2024

-రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన లచ్చిరెడ్డి సునీల్ కు అభినందనలు....
-భూభారతి బిల్లు-2024 (భూమిపై హక్కుల రికార్డు -2024) లోని ముఖ్యాంశాలు...





**హైదరాబాద్, డిసెంబర్ 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అనుభవదారుడి వివరాలు కూడా రెవెన్యూ రికార్డులో నమోదు కానున్నాయి. అనుభవదాడికి ఈ చట్టం రక్షణగా నిలువనుంది. ప్రస్తుత ధరణి చట్టంలో ఈ అవకాశం లేదు. ధరణిలో ఉన్న తప్పులను సవరించడానికి, భూమి ఉండి కూడా కొత్త పాస్ పుస్తకాలు రాని వాళ్లకు (పార్టు-బీ కేసులకు) రికార్డుకు ఎక్కించి పాస్ పుస్తకాలను ఇచ్చే విధంగా కొత్త చట్టం రూపొందించడం జరిగింది. ఈ తరహా భూ సమస్యలను పరిష్కరించడానికి లేదా ఈ పని చేయడానికి లేదా సరి చేయడానికి తహశీల్దార్, ఆర్డీఓ, అదనపు కలెక్టర్ల అధికారం కల్పించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న ధరణి రికార్డును పూర్తిగా ప్రక్షాళన చేసిన తర్వాతనే కొత్త చట్టం కింద రికార్డుగా నమోదు కానుంది. ఇప్పుడున్న ధరణి రికార్డు అప్పటి వరకు తాత్కాలికంగానే కొనసాగనుంది. ప్రక్షాళన చేసి కొత్త రికార్డును రూపొందించడం జరుగుతుంది. భవిష్యత్తులో భూ సర్వేను కూడా చేసి రికార్డును రూపొందించుకునే అవకాశం కల్పించడం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వెనువెంటనే మ్యుటేషన్ జరిగి పాస్ పుస్తకం వస్తుంది. ఒకవేళ ఏదైనా తప్పు జరిగితే అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఈ చట్టం కల్పిస్తోంది. మ్యుటేషన్‌కి మ్యాప్ తప్పని సరిగా ఉంటుంది. పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ ఉంటుంది. దీంతో సరిహద్దు వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉండదు. వారసత్వ భూములకు నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయి. ఇంతకు ముందు ఎలాంటి విచారణ లేకుండానే జారీ చేయడంతో అన్నదమ్ముల మధ్య కుటుంబాలలో వివాదాలకు కారణం అయ్యేది. ఇక నుంచి ఈ పరిస్థితి ఉండదు. 13బీ, 38ఈ, ఓఆర్‌సీ, లావుని పట్టా వంటి మార్గాలలో భూమి వచ్చినప్పుడు పాస్‌పుస్తకాలు పొందే అవకాశం పాత చట్టంలో లేదు. వీరందరికీ కూడా పాస్ పుస్తకాలను ఆర్డీఓ ద్వారా ఇచ్చే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తోంది. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న సుమారు 9 లక్షల పైగా ఉన్న సన్న, చిన్న కారు రైతులకు ఈ చట్టం పరిష్కారం చూపుతుంది. పాత చట్టంలో ఈ అవకాశం లేదు. గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా హక్కుల రికార్డును ఈ చట్టం కల్పిస్తోంది. మనిషికి ఆధార్ వలె భూ యజమానులకు భూధార్ ఇవ్వడం జరుగుతుంది. భూ సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కారం కానున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, ప్రత్యేకం భూమి ట్రిబ్యునల్ ఏర్పాటు జరుగనుంది. ఏ విధమైన భూ సమస్యలున్నా కోర్టులకు వెళ్ల కుండా జిల్లా స్థాయిలోనే పరిష్కారం దొరుకుతుంది. ఏ రైతైనా ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో అప్పీల్ చేసుకోలేని పరిస్థితి ఉంటే, అలాంటి వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అంద చేస్తోంది. ఇక నుంచి గ్రామ స్థాయిలోనే రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుంది. కొత్త చట్టంతో గ్రామానికో రెవెన్యూ అధికారి రానున్నారు. రెవెన్యూ సేవలు క్షేత్ర స్థాయిలో అందుబాటులోకి రానున్నాయి.

# చైర్మన్ గారు గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు ఇప్పించండి

-తెలంగాణ తాజా మాజీ సర్పంచులను ఆదుకోండి
- శాసనమండలిలో సర్పంచుల బిల్లుల చెల్లింపు పై మాట్లాడిన ఎమ్మెల్సీ కవితకి, నవీన్ రెడ్డికి సర్పంచుల సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు
-సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి



**కద్దాల్,డిసెంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ గ్రామ పంచాయతీలలో పెండింగ్ లో ఉన్న బిల్లుల విషయమై తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత, నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 2019 - 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సూచనలు మరియు ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు - మనబడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని చైర్మన్ కు తెలియజేసినట్లు సంఘం అధ్యక్షుడు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీకి కనీసం 5 లక్షల నుండి 50 లక్షల వరకు బిల్లులు బకాయిలో ఉన్నట్లు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లామని అధ్యక్షుడు తెలిపారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఈ క్రమంలో మా పాలకమండలి గడువు ముగిసి పది నెలలు కావోస్తున్నాగాని ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందక 12,769 గ్రామపంచాయతీ సర్పంచుల యొక్క బాధలు వెలకట్టలేనివని, గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని చైర్మన్ గారికి వివరించినట్లు తెలిపారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని ఇట్టి విషయమై అధికారులకు, ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యంగా ఉందని చైర్మన్ కి వివరించినట్లు సంఘం నేతలు తెలిపారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు మొత్తం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించడం జరిగిందని, వెంటనే ఇట్టి విషయమై చైర్మన్ సానుకూలంగా స్పందించి గ్రామపంచాయతీలలో పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహా రెడ్డి తెలిపారు. ఈ రోజు శాసనమండలిలో సర్పంచుల బిల్లుల చెల్లింపు పై మాట్లాడిన ఎమ్మెల్సీ కవితకి, నవీన్ రెడ్డికి సర్పంచుల సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు నేతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టు సాగుతో సిరుల పంట

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ ప్రతినిధి,డిసెంబర్18,**
పట్టు సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని దర్శు తాండ గ్రామంలో పట్టు పరిశ్రమ సాగు షెడ్డు నిర్మాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ పంటలు వేసి నష్టపోకుండా ఆదాయం వచ్చే పట్టు సాగు చేపట్టాలని, గ్రామ రైతులు పంట మార్పిడి చేయాలని సూచించారు. పట్టు పరిశ్రమ అధికారులను శాస్త్రవేత్తలను సంప్రదించి వారి సూచనల మేరకు పట్టు పురుగుల పెంపకంలో పాటించాలన్నారు. కర్ణాటక రైతుల వలె పెట్టుబడి తో అధిక లాభం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ సంయుక్త సంచాలకులు అనసూయ సహాయ పట్టు పరిశ్రమ అధికారి అరవింద్, సంపత్,రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# అనుమతులు పొందడానికి ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**వనపర్తి,18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** లేఅవుట్ లకు అనుమతులు పొందడానికి ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిధి భార్గవి నగర్ విశ్వ భారతి స్కూల్ సమీపంలో వేసిన లేఔట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అనుమతుల కోసం సదరు లే అవుట్ యజమానులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి ముందస్తు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లే అవుట్ లోని హద్దులను, ఇతర నిబంధనలను పాటించారా లేదా అని పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ లకు అనుమతులు పొందడానికి ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం ఆత్మకూరు మండల పరిధిలోని మూలమళ్ళ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వేయర్లు వేగంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వేలో వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ఆత్మకూరు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కేజీబీవీ లోని కిచెన్, వంట సామాగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు. వంట సామాగ్రి స్టాక్ కు సంబంధించిన రిజిస్టర్ లను చెక్ చేశారు. స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేస్తున్నారా అని ప్రశ్నించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి నాణ్యత, ఎక్స్పైరీ డేట్ పని సరిగా చెక్ చేయాలని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. రోడ్లు భవనాల శాఖ డిఈ సీతారామస్వామి, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, తాసిల్దార్ చాంద్ పాషా, మున్సిపల్ కమిషనర్ శశిధర్ , తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉరి వేసుకొని గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య



**కుత్బుల్లాపూర్ డిసెంబర్18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంసూరారం పోలీస్ స్టేషన్ పరిధి లాల్ సాహెబ్ గూడ నిర్మాణస్య ప్రాంతంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య, ఆవులను కాసే కాపరి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్న సూరారం పోలీసులు మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

# చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు





**మేడ్చల్,డిసెంబర్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఏఐసీసీ పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు,ఎమ్మెల్యేలు మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్న చలో రాజ్ భవన్ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్న లిటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.

# పీ & జీ బ్రో లిమరియు ఆహ్లాదం బ్యాంకేట్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి పరిధిలో వెంకట్ రావు నూతనంగా ఏర్పాటు చేసుకున్న పీ %చ% జీ బ్రో మరియు ఆహ్లాదం బ్యాంకేట్ హాల్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మురళి, కృష్ణ, సురేష్, నాని మరియు తదితరులు పాల్గొన్నారు .

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి,18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** జిల్లాలో క్యాన్సర్ అనుమానిత మహిళలకు హైదారాబాద్ లోని ప్రముఖ యం.ఎన్. జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి మహేష్, సన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, సురభి నర్సమ్మ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం కోట్ల రూపాయల విలువ చేసే మామోగ్రమి యంత్రాలను ఈ రోజు(బుధవారం) జిల్లాకు తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్ పారిశుధ్య మహిళా సిబ్బంది, ఇతర గ్రామాల్లోని క్యాన్సర్ అనుమానిత మహిళలను 102 వాహనం ద్వారా ఇక్కడికి తీసుకురావడం జరిగిందని అందరూ క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా బి.పి. షుగర్, టి.బి వంటి పరీక్షలు సైతం ఈరోజు ఇక్కడే ఉచితంగా నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ వనపర్తి జిల్లాకు ఖరీదైన వైద్య పరికరాలు తెచ్చి ఉచితంగా క్యాన్సర్ వైద్య పరిక్షలు నిర్వహించినందుకు యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యానికి, సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కృతజ్ఞతలు తెలిపారు. సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ అనేది తన నలుగురి కుటుంబ సభ్యుల పేర్లతో సత్తయ్య, ఆదర్శ్, నర్సమ్మ, అభిలాష్ పెట్టడం జరిగిందని తెలియజేశారు. సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యురాలు, ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సురభి నర్సమ్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం పై పెట్టే దృష్టి తన ఆరోగ్యం పై పెట్టరని అందువల్ల ఆరోగ్యం క్షీణించాక బాధ పడుతుంటారన్నారు. తన తల్లి క్యాన్సర్ వ్యాధితో 1996 లో మరణించిందని, అందుకే మహిళలకు ఆరోగ్య పరంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో సన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, కలెక్టర్ సతీమణి డా. నిపున్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, యం.ఎన్.జే హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ కాలనీలో పర్యటించిన డిఎస్పి రాజశేఖర్ రాజు

**-ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే కేసులు నమోదు చేస్తాం**



**మిర్యాలగూడ , డిసెంబర్ 18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, టూ టౌన్ సీఐ నాగార్జున ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా డాక్టర్స్ కాలనీలో పర్యటించారు.ట్రాఫిక్ అంతరాయం కలగకూడదని డాక్టర్స్ కాలనీలో ప్రతి ఒక్క హాస్పిటల్ నిర్వాహకులు మెడికల్ షాప్ వారు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందేనని లేనియెడల కేసులు నమోదు చేస్తామన్నారు. డాక్టర్స్ కాలనీలో హాస్పిటల్ నిర్వాహకులు, మెడికల్ షాపు వారు రోడ్ల పై ఏర్పాటు చేసినటువంటి బోర్డులను ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ యాదవ్ పోలీస్ సిబ్బందితో కలిసి తొలగించారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ డాక్టర్స్ కాలనీలోకి రావాలి అంటే వాహనాలను రోడ్లపై నిలుపుదల చేయటం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి బోర్డులను ఏర్పాటు చేసిన, వాహనములను రోడ్లపై పార్కు చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట ట్రాఫిక్ సిబ్బంది చంద్రశేఖర్ క్రాంతికుమార్ నాగరాజు సుమన్ అక్రమ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలి




**కేసముద్రం,డిసెంబర్ 18, 18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుల సత్తా చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. అజయ్ సారథి రెడ్డిఅన్నారు . బుధవారం మండలంలోని అమీనపురం గ్రామంలో సిపిఐ మండల విస్తృత స్థాయి సమావేశం కాసు సాయి చరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మతతత్వ విధానాలతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. దేశ జాతి సంపదలైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ సంపదను దోచుకుంటుందన్నారు. సంస్కరణ పేరుతో కార్మిక చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచే విధంగా చట్టాలను తయారు చేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమా లేక కార్పోరేట్ శక్తులకు వత్తాసు పలికే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా దాట వేస్తుందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి మండల కేంద్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న రని అన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాదలను నివారించవన్నారు. గత ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వలన అనేక ప్రమాదాలతో కోట్లాది రూపాయల ఆస్తిని కోల్పోయారని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వమైన అగ్నిమాపక కేంద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని . ప్రజల పక్షాన అనునిత్యం ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించడం వలన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, జిల్లా కార్యక సభ్యుడు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న,సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, కముటం ఉపేందర్, గుండెల కొమరయ్య, గుండు సోమయ్య ,అందె గురువయ్య. మంద శ్రీను. మదత నారాయణ.పూజారి రవి. సట్ల విజేందర్, చొప్పరీ వెంకటయ్య.ఎస్ కే ఇమామ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నిక



**పర్వతగిరి,18డిసెంబర్, 18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బీజేపీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికను చేపట్టారు.పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలోని 241,242,244 బూత్ లకు పర్వతగిరి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.బూత్ అధ్యక్షులుగా వక్కల రాజు,తౌర్రి లక్ష్మణ్ యాదవ్, భూక్య పరమేష్ ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా బూత్ అధ్యక్షులుగా ఎన్నికైన వీరిని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు,వర్ధన్నపేట మండల సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ పట్టాపురం ఏకాంతం గౌడ్,పర్వతగిరి మండల సంస్తాగత ఎన్నికల ఇంచార్జ్ సాంబయ్య యాదవ్ సన్మానించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ భారతదేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేసుకుంటూ దేశ ప్రజల మన్నన పొంది మూడవసారి ప్రభుత్వాన్ని కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.దేశంలో శాంతి, సమానత్వం,యువత రాజకీయాల్లోకి రావాలన్నా ఇవాళ దేశంలో బీజేపీ ఒకటే కనపడుతుందన్నారు. పారిశ్రామిక రంగంలో,సాంకేతిక రంగాల్లో కానీ, ప్రపంచ దేశాలలో శాంతి నెలకొల్పే విధంగా మోదీ పరిపాలన కొనసాగుతుందని తెలిపారు.అందుకే ప్రతి గ్రామంలో యువకులు,కార్మికులు,రైతులు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలో తమ నాయకత్వాన్ని నిరూపించుకోవడం కోసం పనిచేస్తున్నారని అన్నారు.

## బానోత్ సుమన్ కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేత



**న్యూస్ డిసెంబర్ 18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చెన్నారావుపేట మండలం పాపయ్య పేటలో ధర్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవలే బానోత్ సుమన్ హైదరాబాదులో యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది మృతుని కుటుంబం.. ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు. మొగిలి వెంకట్ రెడ్డి సహకారంతో ధర్మ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య శంకర్ ఆధ్వర్యంలో సన్న బియ్యం ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో.. సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు మాజీ సర్పంచ్ బాలు నాయక్ నెక్కొండ బ్లాక్ ఉపాధ్యక్షుడు భాస్కర్ భూక్య రాజు భూక్య సాలమ్మ వీరన్న రామోజీ అమర్ సింగ్ చిన్న దసురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పోలీసులంటూ..ఫోన్ కాల్స్- నమ్మొద్దు.

**-ఎస్ఐ మురళీధర్ రాజ్**



**కేసముద్రం,18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సైబర్ నేరాలు,అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్,తెలిపారు. కేసముద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఇటీవల మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మరియు గూడూరు మండల కేంద్రల్లో సైబర్ నేరగాళ్ళ ఘరానా మోసాలు బయటపడ్డాయనీ తెలిపారు. ఏఎస్ఐ నీ అంటూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి డబ్బులు ఫోన్ పే చేసుకున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ ని మాట్లాడుతున్నానని మాటలు కలిపి,ఎస్సై కూతురు హాస్పటల్ లో ఉందని,ఆరోగ్యం బాగాలేదని ట్రీట్మెంట్ కు డబ్బులు కావాలని,క్యాష్ ఇస్తానని ఫోన్ పే చేయాలని కోరిన సైబర్ నేరగాళ్ళు కొద్దిసేపటి తరువాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని రావడంతో తాను మోసపోయానని తెలిసి పోలీసులను ఆశ్రయించిన సంఘటన జరిగాయని తెలిపారు.కావున ప్రజలు ఎవరు కూడా పోలీసులని ఫోన్ చేసి డబ్బులు పంపమంటే పంపి మోసపోవద్దని,సైబర్ నేరస్థుల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు.ఎవరైనా ఈ విధంగా ఫోన్ చేసినట్లయితే వెంటనే 1930 ఫోన్ చేయాలని తెలిపారు.

# రేషన్ బియ్యం అక్రమాలపై సామాజిక కార్యకర్త నరేష్ దండు ధ్వజం

**హైదరాబాద్,18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రభుత్వం పేదల కడుపు నింపేందుకు ఉద్దేశించిన రేషన్ బియ్యం, దళారుల అక్రమ కార్యకలాపాలతో బ్లాక్ మార్కెట్‌కు చేరి, లక్షల కోట్ల రూపాయల అవినీతి చక్రాన్ని నడిపిస్తోంది. ఈ దోపిడీ వెనుక ఉన్న అధికారుల నిర్లక్ష్యంపై సామాజిక కార్యకర్త నరేష్ దండు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




**పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌లో బంగారం**
అధికారులు, దళారుల చేతిలో పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌లో బంగారంగా మారుతోంది. ఇటీవల ఖమ్మం జిల్లాలో 100 టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ రెడ్ హ్యాండ్‌గా పట్టుబడిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. గోదాముల నుంచి నేరుగా ప్రయివేట్ రైస్ మిల్లు యజమానుల దగ్గరికి బియ్యం చేరుతుండటంతో మాఫియా స్టైల్‌లో సాగుతున్న ఈ వ్యవహారం పేదలకు అందాల్సిన న్యాయమైన రేషన్ హక్కును దోచుకుంటోంది.

**సివిల్ సప్లై గోదాములు అవినీతి కేంద్రాలుగా**
పేదలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాల్సిన సివిల్ సప్లై గోదాములు అక్రమార్కుల కేంద్రాలుగా మారినవన్నీ తాజా కేసులు ధృవీకరిస్తున్నాయి. గుంటూరు జిల్లాలో, 30 టన్నుల రేషన్ బియ్యాన్ని సరఫరా పేరుతో లారీ ద్వారా తరలించుతుండగా, కేవలం నకిలీ బిల్లులు చూపించి బియ్యాన్ని దారిమళ్లించారు. ఈ వ్యవహారంలో అధికారులు కూడా పాల్గొన్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి.

**లంచాల మత్తులో జోగుతున్న అధికారులు**
అధికారులు బియ్యం నాణ్యతను పరీక్షించి పంపిణీ చేయాల్సిన నిబంధనలను లంచం అనే మందుతో నిర్వీర్యం చేస్తూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. నరేష్ పేర్కొన్న హైదరాబాద్ కేసులో, గోదాంలో ఉన్న కేవలం 70% బియ్యానికే బిల్ చూపించి మిగతా 30% బియ్యం ప్రయివేట్ మిల్లులకు తరలించారు. దీనికి సంబంధించి స్థానిక అధికారులు లంచం తీసుకున్నట్లుగా ఆధారాలు బయటపడ్డాయి.

**పేదల బియ్యందళారుల లాభం**
రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చి, అదే రేషన్ బియ్యాన్ని దళారులు మార్కెట్ రేటుకు విక్రయిస్తున్న ఉదాహరణలు అనేకం ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో, ఒక వ్యక్తి స్థానిక రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, వాటిని పోషకాహార కార్యక్రమాల పేరుతో హొటళ్లకు అమ్మిన దాఖలాలు వెలుగులోకి వచ్చాయి.

**నగదు బదిలీతో సమస్యకు పరిష్కారం**
ఈ అవినీతి వ్యవస్థకు అడ్డుకట్ట వేయడానికి నరేష్ ప్రస్తావించిన ఒక మార్గం నగదు బదిలీ విధానం. ప్రభుత్వం రేషన్ బియ్యం బదులు నేరుగా రేషన్ కార్డు దారులకు నగదు బదిలీ చేస్తే, ఈ దళారుల ముఠాలు పూర్తిగా నిర్మూలన చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.



**నరేష్ దండు**

**తక్షణమే ప్రధాని మోడీ జోక్యం చేయాలి**
"ఇది సాధారణ దోపిడీ కాదు, ఇది లక్షల కోట్ల రూపాయల దోపిడీ!" అని నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవినీతి వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి, ప్రధానమంత్రి మోడీ తక్షణం జోక్యం చేసుకోవాలని ఆయన కోరుతున్నారు.

**అధికారులపై చర్యల డిమాండ్**
- సివిల్ సప్లై వ్యవస్థలో పారదర్శకతను మెరుగుపరచాలి.
- అధికారులపై కఠిన చర్యలు: దళారులతో చేతులు కలిపిన అవినీతి అధికారులను గుర్తించి, చట్టపరంగా శిక్షించాలి.
- ?బియ్యం సరఫరా నుంచి పంపిణీ వరకు జీపీఎస్ ట్రాకింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టాలి.

**ప్రజల న్యాయం కోసం నరేష్ పిలుపు**
"పేదల కడుపు నింపాల్సిన బియ్యం అక్రమార్కుల లాభాలకే వాడబడుతుంటే, పథకాలకే అర్థం లేదు," అని నరేష్ స్పష్టం చేశారు. ఈ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన బాధ్యత అందరి మీద ఉందని, పేదల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పేదల కడుపునింపాల్సిన బియ్యం అక్రమార్కుల లాభాలకే వాడబడుతుంటే, పథకాలకే అర్థం లేకుండా పోతుంది. ఈ వ్యవస్థకు ముగింపు ఇవ్వాలని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి."

# వరి కొయ్యలను కాల్చకుండా భూసారాన్ని పరిరక్షించుకుందాం

**-వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి**
**-వరి కొయ్యలను, పత్తి కట్టెను కాల్చడం ద్వారా జరిగే నష్టాలపై రైతులకు అవగాహన**

**/ఖమ్మం 18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వరి కొయ్యలను,పత్తి కట్టెను పొలాలు,చేనులలో కాల్చడం వలన భూసారాన్ని కోల్పోవడంతో పాటు వాతావరణ కాలుష్యం,మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి అన్నారు.వీవీ పాలెం క్లస్టర్ లో బుధవారం వరి కొయ్యలను,పత్తి కట్టెను పొలాలలో కాల్చడం వల్ల జరుగు అనర్ధాలపై రైతులకు వివరించారు.ఈ సందర్భంగా శిరిణ్మయి మాట్లాడుతూ...వానాకాలంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే పంటల్లో వరి, పత్తి ప్రధానమైనవి అన్నారు. సాగు చేసే పంటల్లో సుమారు 80-90 శాతం పంట వ్యర్థాలు అవశేషాలు వరి, పత్తి నుండి ఉత్పత్తి అవుతున్నాయి. సుమారుగా ఒక హెక్టార్లో పండించిన వరి నుండి 6-7.5 టన్నులు, పత్తి నుండి 2-3 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయి. పంటలు కోసిన 30-40% వరి కొయ్యలను, 90-95% పత్తి మోళ్లను కాల్చడం జరుగుతుందన్నారు."పంట అవశేషాలను తగలబెట్టడం వలన జరిగే నష్టాలు"ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం



జరుగుతుందన్నారు.అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్,199 కిలోల బూడిద,2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందన్నారు.మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడం జరుగుతుందన్నారు.మండే అవశేషాల నుండి వచ్చే వేడి నేల ఉష్ణోగ్రతను పెంచి నేలలో ఉండే ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు మరణిస్తాయన్నారు.గ్రీన్ హౌస్ వాయువులు,ఇతర విష వాయువులు విడుదలైన వాతావరణంలో మార్పులు జరగటం అవుతుందన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి.స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలోనే కలియదున్నాలన్నారు.వరిగడ్డిని తొందరగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా సూక్ష్మజీవుల నుండి తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంటను వేసుకోవచ్చన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని,పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలని,తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లడం ద్వారా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చన్నారు.ఒక హెక్టారు పత్తి పంట నుండి సుమారుగా 2 టన్నుల అవశేషాలు ఉత్పత్తి అయితే,కాల్చడం వలన 12.4 - 20 కిలోల నత్రజని, 1.6 కిలోల భాస్వరం, 12.2-13.6 కిలోల పొటాష్ భూమికి అందకుండా వృదా అవుతుంది గనుక ప్రత్తి మోళ్లను రోటవేటర్ లేదా షెడ్డర్ తో భూమిల్లో కలియదున్నాలన్నారు.ఈ విధంగా ఎంతో విలువైన పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో సద్వినియోగం చేయడం ద్వారా ఇటు భూసారం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి,ఎరువుల మోతాదును తగ్గించుకొని,ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని ఏఈఓ శిరిణ్మయి రైతు సోదరులకు వివరించారు.


# రష్యా బలగాల అదుపులో మాస్కో బాంబు పేలుడు అనుమానితుడు

## ఘటన నుంచి బయటపడిన డ్రైవర్



మాస్కో : సీనియర్ సైనిక జనరల్ సహా ఇద్దరు మృతికి కారణమైన మాస్కో బాంబు పేలుడుకు సంబంధించి అనుమానితుడిని తమ అదుపులోకి తీసుకున్నట్లు రష్యన్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎఫ్ఎస్‌బి బుధవారం తెలిపింది. ఆ అనుమానితుడు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సర్వీసెస్ రిక్రూట్ చేసుకున్న ఉజ్బెక్ పౌరుడని పేర్కొంది. ఆ వ్యక్తి పేరును ఎఫ్ఎస్‌బి వెల్లడించలేదు. ఉక్రెయిన్ తనను నియమించిందని ఆ వ్యక్తే చెప్పాడని, 30ఏళ్ల లోపు వయసు వుందని తెలిపింది. ఉక్రెయిన్‌లో మాస్కో మిలటరీ ఆపరేషన్ సందర్భంగా చేపట్టిన చర్యలపై బ్రిటన్, కెనడాలతో సహా పలు దేశాల నుండి రష్యా సైనిక జనరల్ కిరిలొవ్ ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. నిషేధిత రసాయన ఆయుధాలతో యుద్ధం చేస్తున్నారంటూ సోమవారం ఉక్రెయిన్ ఆయనపై క్రిమినల్ దర్యాప్తు చేపట్టగా, మంగళవారం బాంబు దాడిలో చనిపోయారు. ఈ దాడిలో కిరిలొవ్ ప్రయాణిస్తున్న కారు బాగా దెబ్బతినగా, డ్రైవర్ గాయాలతో బతికి బయటపడ్డాడు. తన నివాసం నుండి కిరిలొవ్ బయటకు రాగానే రిమోట్ పరికరంతో పేలుడు పదార్థాలను పేల్చివేసినట్లు భావిస్తున్నారు. పేలుడుకు 1.5 మీటర్ల దూరంలోనే వున్న కిరిలోవ్ ఆయన సహాయకుడు చనిపోయారు. ఆ సమయంలో డ్రైవర్ తన అధికార వాహనంలో వున్నారు. ఆ పేలుడు ధాటికి డ్రైవర్ కంగారు పడ్డాడు. పదునైన ముక్కలు ముఖంపై లోతుగా గుచ్చుకుపోవడంతో డ్రైవర్ ముఖం గుర్తు పట్టడానికి వీల్లేకుండా పోయింది. ఉక్రెయిన్ స్పెషల్ సర్వీసెస్ ఈ దాడికి పాల్పడ్డాయని రష్యా దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.


# ముంబై తీరంలో పడవ ప్రమాదం. 13 మంది మృతి



హైదరాబాద్ 18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ముంబై తీరంలో జరిగిన పడవ ప్రమాదంలో 13 మంది మృతి చెందినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ వెల్లడించారు. 101 మందిని కాపాడినట్లు తెలిపారు. చనిపోయిన వారిలో 10 మంది పర్యటకులు కాగా.. ముగ్గురు నేవీ సిబ్బంది ఉన్నట్లు ప్రకటించారు. పర్యాటకులతో వెళ్తున్న పడవను నేవీకి చెందిన స్పీడ్‌బోటు ఢీకొట్టడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.
'గేట్ వే ఆఫ్ ఇండియా' నుంచి ఎలిఫెంటా గుహలకు 'నీల్‌కమల్' అనే ఫెర్రీ.. దాదాపు 100 మందికి పైగా పర్యటకులతో బయలుదేరింది. ఈ క్రమంలో చక్కర్లు కొడుతూ వేగంగా వచ్చిన నేవీకి చెందిన ఓ స్పీడ్ బోటు దాన్ని బలంగా ఢీకొట్టింది. దాంతో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 13కి చేరింది. అయితే, ఘటనా సమయంలో ఫెర్రీతోపాటు నేవీ బోటులో ఎంత మంది చొప్పున ఉన్నారనే విషయంపై స్పష్టత లేదు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. 11 నేవీ పడవలతో సహా తీర ప్రాంత దళాలకు చెందిన మూడు పడవలు, నాలుగు హెలికాప్టర్లు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. పోర్టు అధికారులు, కోస్ట్‌గార్డ్, మత్స్యకారుల సహాయక చర్యల్లో పాల్గొని 101 మందిని కాపాడాయి.

# కేరళలో మంకీ పాక్స్ కలకలం..

18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)-
హైదరాబాద్



కేరళలో మంకీ పాక్స్ కలకలం రేగింది. యూఏఈ నుంచి ఇటీవల కేరళకు వచ్చిన ఇద్దరికి పాజిటివ్ లక్షణాలు కనిపించాయి. ఇద్దరు వ్యక్తులకు జ్వరం, తలనొప్పి, శరీరంపై పలు చోట్ల పొక్కులు వచ్చి నీటి బొడిపెలుగా మొదలై ఎరుపు, నలుపు రంగులోకి మారాయి. దీంతో వైద్యులు పరీక్షలు చేసి మంకీ పాక్స్ సోకినట్లు నిర్ధారించారు. ఇద్దరిని ప్రత్యేక వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నారు. అయితే ఇద్దరు వ్యక్తులకు మంకీ పాక్స్ సోకిన విషయాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ అధికారికంగా ప్రకటించారు. కాగా మంకీ పాక్స్ ఇప్పటికే ప్రపంచ దేశాలను వణికించింది. మొత్తం 122 దేశాల్లో 99, 518 మందికి మంకీ పాక్స్ సోకింది. ఈ మహమ్మారి ఆఫ్రికా దేశాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందింది. దీంతో అక్కడ ప్రభుత్వం గతంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. అయితే మంకీ పాక్స్ కేసులు భారత్‌లోనూ నమోదు అయ్యాయి. సెప్టెంబర్ 9న తొలి కేసు కేరళలో నమోదు అయింది. విదేశాల నుంచి వచ్చిన వ్యక్తికి మంకీ పాక్స్ సోకినట్లు సెప్టెంబర్ 18న కేరళ ప్రభుత్వం వెల్లడించింది. తాజాగా కూడా కేరళలోనే మంకీ పాక్స్ కేసు నమోదు కావడంతో అక్కడి ప్రజలు అందోళనలు చెందుతున్నారు.

# పల్లె పాటల గాన కోకిల రుక్మిణి

(మొదటి తరువాయి)

కోలాటం వంటి పలు కళారూపాల్లో ఆమె తన ప్రతిభను చాటుకుంటూ, పల్లె సంస్కృతికి ఒక గొప్ప అద్దంగా నిలుస్తున్నారు. ఆమె చదివింది ఒకటో తరగతి మాత్రమే అయినా పాడింది 101 పాటలు.

**-ఆర్తనాదాల్ని సంతోషంగా మార్చే పాటలు**

రుక్మిణి పాటలు పాడే విధానం వినువినోదంగా ఉంటుంది. పనిలో ఉన్న కష్టాలను కూడా సంతోషంగా మార్చే విధంగా ఆమె పాటలు ఉంటాయి. పొద్దున్న లేస్తే పొలం పని, చేనుకూలీ, గృహకార్యాలు అన్నీ ఆమెకు అలవాటే. అయితే వీటి మధ్య తన పాటల ద్వారా చుట్టూ ఉన్నవారిలో కొత్త ఉత్సాహాన్ని నింపడం ఆమె ప్రత్యేకత.

**-అమ్మ-నాన్నల నుండి సాంప్రదాయ బాట**

రుక్మిణి తల్లిదండ్రులు కట్టా రామస్వామి గారు, కాషమ్మ. తల్లి నుంచి జానపద గేయాల స్ఫూర్తి తీసుకుని, తండ్రి నుంచి భగవత యక్షగానం నేర్చుకున్నారు. చదువు 1వ తరగతిలోనే ఆగిపోయినప్పటికీ, రుక్మిణి పాటలు జీవిత పాఠాలను అందిస్తున్నాయి. ఈ పల్లె గీతాలు, యక్షగానాలు కలగలిపి వారి కళను మరింత ప్రత్యేకంగా నిలిపాయి.

**పల్లె నుంచి యూట్యూబ్ వరకు5 పాటలు, 50 లక్షల మంది శ్రోతలు**

రుక్మిణి ఇప్పటివరకు యూట్యూబ్‌లో 5 పాటలు విడుదల చేయగా, వాటికి 50 లక్షల మందికిపైగా శ్రోతల ప్రేమ లభించింది. ఈ పాటలు వినేవారు ఆమె గాత్రంలోని మాధుర్యాన్ని, హృదయానికి హత్తుకునే స్ఫూర్తిని వర్ణించలేరు. ఆమె పాటలు ఒక పల్లె జీవితాన్ని ప్రతిబింబించడమే కాకుండా, ఆ జీవనాన్ని ప్రపంచానికి చూపిస్తున్నాయి.

**భవిష్యత్తు కోసం పల్లె కళాకారులను గుర్తించాలి**

రుక్మిణి ప్రతిభ ఆమె వ్యక్తిగత జీవితానికి మించి పల్లె



సంగీత సాంప్రదాయాల ఉనికిని నిలబెట్టడం అనే గొప్ప కృషి చేస్తోంది. అలాంటి వారిని గుర్తించడం, ప్రోత్సహించడం ప్రభుత్వాల, సాంస్కృతిక సంస్థల బాధ్యత. పల్లె పాటల సాంప్రదాయాలు గోచరంగా ఉండటం వల్ల గ్రామీణ సంస్కృతికి కొత్త జీవం లభిస్తుంది.

**సమాచారం ద్వారా 'జానపథం'కి ప్రాణం పోయాలి**

ప్రభుత్వం, ప్రత్యేకంగా జానపద కళాకారులను గుర్తించడానికి కార్యక్రమాలు ప్రవేశపెట్టాలి. పల్లె కళలు, గీతాలను ప్రోత్సహించేందుకు పథకాలు రూపొందించి, వారి గళాలను పెద్ద మైకంగా ప్రపంచానికి వినిపించాలి. ఇలా చేస్తే జానపద గేయాల 'జానపథం' ఆగకుండా ముందుకు సాగుతుంది.

**రుక్మిణి పాడే పాటలు:**

-పల్లె జీవన సౌందర్యాన్ని ప్రతిబింబిస్తాయి

- గ్రామీణ జీవితంలో ఆనందాన్ని పెంచి, కష్టాలను మరిపిస్తాయి.

-భగవత గీతాలు, యక్షగానం, కోలాటం వంటి సంప్రదాయ కళారూపాలకు కొత్త గౌరవాన్ని తెస్తాయి.

**మనం చేయాల్సింది ఏమిటి?**

- ప్రభుత్వం: ఈ తరహా ప్రతిభను గుర్తించి ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందించాలి.
- సంస్థలు: జానపద గేయాలపై అధ్యయనం చేసి, రికార్డులు సిద్ధం చేయాలి.
- మీడియా: పల్లె కళాకారుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయాలి.

**ఆర్తనాదాల్ని సంతోషంగా మార్చే పాటలు**

రుక్మిణి పాటలు పాడే విధానం వినువినోదంగా ఉంటుంది. పనిలో ఉన్న కష్టాలను కూడా సంతోషంగా మార్చే విధంగా ఆమె పాటలు ఉంటాయి. పొద్దున్న లేస్తే పొలం పని, చేనుకూలీ, గృహకార్యాలు అన్నీ ఆమెకు అలవాటే. అయితే వీటి మధ్య తన పాటల ద్వారా చుట్టూ ఉన్నవారిలో కొత్త ఉత్సాహాన్ని నింపడం ఆమె ప్రత్యేకత. కట్టా రుక్మిణి పాటలు పాడుతూ తాను పనిచేసే వారికి ప్రేరణగా నిలుస్తున్నారు. అలాంటి కళాకారులు మన సమాజానికి ఎంతో అవసరం. పల్లె గేయాల ఆవిష్కరణలో ఆమె చేస్తున్న కృషి సాంస్కృతిక పునరుద్ధరణకు మార్గదర్శకంగా మారుతోంది. ఇటువంటి ప్రతిభను ప్రోత్సహించడం మన బాధ్యతగా తీసుకుందాం! 'రుక్మిణి పల్లె గేయాల గాధగా మిగిలిపోతారు. ఆమెకు అవసరమైన గుర్తింపు, గౌరవం, ప్రోత్సాహం అందించడమే ఆమెకు మనం చేయగలిగే నిజమైన సత్కారం!"

# సునీత విలియమ్స్ రాక మరింత ఆలస్యం..!

-హైదరాబాద్
భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ రాక మరింత ఆలస్యం కానున్నది. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భూమిపైకి చేరాల్సి ఉంది. అయితే, ప్రస్తుతం నాసా షెడ్యూల్‌ను సవరించింది. దాంతో ఆమె మరోనెల రోజుల పాటు ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌లోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఎదురైంది. మార్చిలో తిరిగి భూమిపైకి చేరుకునే అవకాశాలున్నాయి. స్పేస్‌ఎక్స్ క్రూ-10 మిషన్‌లో ఆలస్యం నేపథ్యంలో ఆలస్యమవుతున్నట్లు నాసా పేర్కొంది. వారం రోజుల మిషన్ కోసం సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్‌లో బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ షిప్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. అయితే, సాంకేతిక కారణాలతో అక్కడే చిక్కుకుపోయారు. జూన్ 6న ఇద్దరూ వ్యోమగాములు ఐఎస్ఎస్‌లోకి వెళ్లగా.. అదే నెల 14న తిరిగి భూమిపైకి రావాలి. కానీ, స్టార్ లైనర్‌లో హీలియం లీకేజీ నేపథ్యంలో ప్రయాణం వాయిదా పడింది. ఆ తర్వాత స్టార్‌లైనర్ షిప్ వ్యోమగాములను ఐఎస్ఎస్‌లోనే వదిలి.. ఒంటరిగా తిరిగి భూమిపైకి చేరింది. ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి తిరిగి తీసుకువచ్చేందుకు నాసా.. స్పేస్‌ఎక్స్ కూ-9ని సిద్ధం చేస్తున్నది. ఈ మిషన్ ఈ ఏడాది సెప్టెంబర్‌ను లాంచ్ చేసింది. క్రూ-9 అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్మోర్‌కు రెండు ఖాళీ సీట్లను ఖాళీగా ఉంచింది. క్రూ-9కి బదులుగా.. క్రూ-10లో తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్త స్పేస్‌క్రాఫ్ట్‌ని సిద్ధం చేసేందుకు స్పేస్‌ఎక్స్‌కు సమయం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రయోగాన్ని మార్చి 2025కి వాయిదా వేసింది. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఎనిమిది రోజుల ప్రయాణం కాస్త తొమ్మిది నెలలపాటు ఐఎస్ఎస్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇదిలా ఉండగా.. నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్ మాట్లాడుతూ వ్యోమగాముల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఛాలెంజర్, కొలంబియా ఘటనలను గుర్తు చేశారు.

# అక్కడ మొబైల్ నెట్‌వర్క్ యమ స్పీడ్

- మొదటి స్థానంలో యూఏఈ
-తొలి మూడు స్థానాలూ గల్ఫ్‌వే
- టాప్ టెన్‌లో కనిపించని అమెరికా జపాన్, జర్మనీ
- 25వ స్థానంలో భారత్



న్యూఢిల్లీ 18 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నేడు ప్రపంచంలో ఇంటర్నెట్ అనేది సామాన్యులకు అత్యంత ముఖ్యమైన అవసరాలలో ఒకటిగా నిలిచింది. ఇంటర్నెట్ సాయంతో ప్రజలు చౌకగా, సమర్థవంతంగా విద్య, ఆరోగ్య రక్షణ, ప్రజా భద్రత, ప్రభుత్వ సేవలను పొందవచ్చు. ఆన్‌లైన్ బోధన, దూరవిద్య పొందాలనుకునే వారికి అందుబాటు ధరలోనే ఇంటర్నెట్ ఆ సదుపాయాలను కల్పిస్తోంది. అయితే ప్రపంచంలో అత్యంత వేగంగా మొబైల్ నెట్‌వర్క్‌ను కలిగిన దేశం ఏదో మీకు తెలుసా?
నవంబర్ నెలకు సంబంధించి స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ అందజేసిన సమాచారం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అత్యంత వేగంగా మొబైల్ నెట్‌వర్క్‌ను అందిస్తున్న మొదటి 10 దేశాల జాబితాలో అమెరికా, జపాన్, భారత్, జర్మనీ వంటి ప్రధాన దేశాలు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.
ఈ జాబితాలో ఐదు ఆసియా దేశాలకు చోటు దక్కింది. మొదటి మూడు స్థానాలూ గల్ఫ్ దేశాలవే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 441.89 ఎంబీపీఎస్ (ఎంబీపీఎస్ అంటే సెకనుకు మెగాబిట్లు. మెగాబిట్ అనేది అతి చిన్న డేటా. డౌన్‌లోడ్ వేగాన్ని కొలవడానికి మెగాబిట్లు ఉపయోగపడతాయి. వీటి సంఖ్య ఎంత ఎక్కువగా ఉంటే ఇంటర్నెట్ ట్రాఫిక్ అంత వేగంగా ఉంటుంది) స్పీడ్‌తో మొదటి స్థానంలో నిలవగా ఖతార్ 358.27 ఎంబీపీఎస్‌తో రెండో స్థానంలో, కువైట్ 263.59 ఎంబీపీఎస్‌తో మూడో స్థానంలోనూ ఉన్నాయి.
స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ అందించిన ముఖ్యమైన సమాచారాన్ని పరిశీలిస్తే%ౌ%యూరో పియన్ యూనియన్ దేశమైన బల్గేరియా 172.49 ఎంబీపీఎస్‌తో నాలుగో స్థానంలో నిలిచింది. 162.22 ఎంబీపీఎస్‌తో డెన్మార్క్ ఐదో స్థానంలో, 148.34 ఎంబీపీఎస్‌తో దక్షిణ కొరియా ఆరో స్థానంలో, 146.56 ఎంబీపీఎస్‌తో నెదర్లాండ్స్ ఏడో స్థానంలో, 145.74 ఎంబీపీఎస్‌తో నార్వే ఎనిమిదో స్థానంలో, 139.58 ఎంబీపీఎస్‌తో చైనా తొమ్మిదో స్థానంలో, 134.14 ఎంబీపీఎస్‌తో లక్సెంబర్గ్ పదో స్థానంలో నిలిచాయి. సింగపూర్ (127.75 ఎంబీపీఎస్), అమెరికా (124.61 ఎంబీపీఎస్), బ%ఎ%్రైన్ (118.36 ఎంబీపీఎస్), ఫిన్లాండ్ (114.45 ఎంబీపీఎస్) తర్వాతి స్థానాలను ఆక్రమించాయి.
జపాన్ 51.95 ఎంబీపీఎస్ మొబైల్ ఇంటర్నెట్ స్పీడ్‌తో 59వ స్థానంలో నిలిచింది. 20.89 ఎంబీపీఎస్‌తో పాకిస్తాన్ 97వ స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ 28.26 ఎంబీపీఎస్‌తో 88వ స్థానంలో నిలిచింది. కాగా మన దేశంలో మొబైల్ ఇంటర్నెట్ స్పీడ్ 100.78 ఎంబీపీఎస్. సూచికలో మన స్థానం 25. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ విషయానికి వస్తే మన దేశం నేపాల్ కంటే వెనుకబడి ఉంది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ స్పీడ్ 63.55 ఎంబీపీఎస్‌తో భారత్ 91వ ర్యాంకులో ఉండగా 70.94 ఎంబీపీఎస్‌తో నేపాల్ 87వ స్థానంలో నిలిచింది.